بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ      نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ      وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 06.03.2015 (Telugu)

**అల్లాహ్ మన హృదయముల పాతాళము వరకు చూడును, మన సర్వము అతనికి తెలుసు. ప్రాథమిక విషయములతో అతనిని మోసము చేయలేరు. అతడు అసలు, నకలీని గుర్తించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. నకిలీ కర్మలను అతడు ఆమోదించడు. కర్మల లెక్కింపు జరిగే రేపటి గురించి ఒక విశ్వాసి చాలా చింతించవలసిన సందర్భమిది.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 06.03.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తి పఠించి దాని అనువాదమిట్లు తెలిపిరి.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَلْتَنْظُرْ نَفْسٌ مَا قَدَّمَتْ لِغَدٍ وَاتَّقُوا اللَّهَ إِنَّ اللَّهَ خَبِيرٌ بِمَا تَعْمَلُونَ وَلَا تَكُونُوا كَالَّذِينَ نَسُوا اللَّهَ فَأَنْسَاهُمْ أَنْفُسَهُمْ أُولَئِكَ هُمُ الْفَاسِقُونَ

(అల్ హష్ర్: 19,20) ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడుము. ప్రతి ప్రాణి రేపటి కొరకు ముందు పంపునదేమని దృష్టియందుంచుకొనవలెను. అల్లాహ్‌కు భయపడుము. నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్ బాగుగా ఎరుగును. అల్లాహ్‌ను విస్మరించిన వారి వలే కాకుము. అప్పుడు అల్లాహ్ స్వయముగా వారితో వారిని విస్మరింపజేసెను. వీరే నేర చరితులు.

దుష్టత్వములను, పాపములను సాధారణమైనవిగా భావించి, వాటితో దూరముండక పోవడమే ప్రతి దుష్టత్వము, పాపమునకు మూలము. ఒక వ్యక్తి ఇదే నిర్లక్ష్యము వలన తర్వాత పెద్ద పాపములకు పాల్పడును. ఎందుకనగా మానవుడు క్రమేణ సత్కార్యములను మరచిపోవును. ఒక విశ్వాసి పొందవలసిన సత్కార్య ప్రమాణములను మరచిపోవును. అల్లాహ్ భయము తగ్గిపోవును. నేటి, ఈ ప్రాపంచిక తళుకు బెళుకుల విశ్రాంతి, సౌకర్యాలు, బంధుమిత్రుల సంబంధముల గురించి మాత్రమే ఆలోచించకుము. మీరు రేపటి గురించి చింతించవలెనని అల్లాహ్ విశ్వాసులకు గట్టిగా సూచించెను. మీరు మరణించిన తర్వాతి జీవితము, లెక్కింపు విశ్వాసమును కేంద్రీకరించి చింతించవలెను. ఇది జరిగినప్పుడే మీ నిజమైన ప్రవర్తనల అభివృద్ధి జరుగును. అప్పుడు ప్రాథమిక ప్రవర్తనలే కాక అల్లాహ్ ప్రీతి ఉద్ధేశముతో యుండును. రేపటిపై దృష్టి యున్నప్పుడే మీరు నిజమైన ఆధ్యాత్మిక ప్రగతి సాధింతురు. విశ్వాసి అనే ప్రకటన సరియగును. రేపటిపై దృష్టి సారించి, అల్లాహ్ ప్రీతిని ఆశించుచు, అతని ఆదేశములను పాటించుటకు కృషి చేసినప్పుడే మీరు నిశ్చయమైన, నిస్వార్థ, సత్యమైన దైవ విశ్వాసము కూడ అల్లాహ్ దృష్టిలో స్వచ్ఛమగును.

అల్లాహ్ ఈ ఆదేశమును మనలోని ప్రతి ఒక్కరు అతి శ్రద్ధ, ప్రయత్నముతో అర్థము చేసుకోవలసిన అవసరమున్నది. అల్లాహ్ భీతిని అవలంభించుచు రేపటిని సవరించు మన కర్మలు, విషయములను గుర్తుంచుకోవలెను. పాతాళము వరకు చూడగల అల్లాహ్‌ను మనము సామాన్య విషయములతో సంతోషరచలేము. అల్లాహ్ అసలు, నకిలీ కర్మలలో తేడాను గమనించును. నకిలీ కర్మలను అతడు స్వీకరించడు. కర్మల లెక్కింపు జరిగే రేపటి గురించి ఆలోచించవలెను. అవిశ్వాసుల వలే మనము ఈ ప్రపంచమునే సర్వముగా భావించకూడదు. నిజమైన విజయములను పొందుటకు నిష్టాపరతను పాటించవలెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. "ఇహ పరలోకములో విజయము సాధించుట ఒక ఉపాయము అల్లాహ్ సూచించెను. అనగా మానవుడు రేపటి గురించి ఆలోచించవలెను. దీని వలన ఈ ప్రపంచము కూడ సరిదిద్దుకొనును, పరలోకము కూడ సరిదిద్దుకొనును. పవిత్ర ఖుర్ఆన్ బోధన وَلۡتَنۡظُرۡ نَفۡسٌ مَّا قَدَّمَتۡ لِغَدٍ ను పాటించడంతో మానవుడు ఈ ప్రపంచములో విజయము సాధించును, పరలోకములో కూడ సఫలమగును. పరలోకము కొరకు నేటి నుండే సన్నద్ధము కానిదే పరలోకము కొరకు తగిన సామాగ్రిని సమకూర్చుకోలేము." ఈ సూక్తిని మనము నికాహ్ ఖుత్బా సమయమున కూడ మనము చదివెదము. తమ రక్త సంబంధీకుల పట్ల శ్రద్ధ వహించగలరని నికాహ్ సందర్భమున పఠించే సూక్తులలో అల్లాహ్ సూచించెను. ఈ సంబంధముతో సహా కలిగే బాధ్యతలను కూడ దృష్టియందుంచుకోవలెను. సత్కర్మల, బంధుత్వములను పాటించుటకు కారణమగు సత్యమును అవలంభించుము.

వారు తమ గృహ, వంశ శాంతిని చిన్న చిన్న విషయములు నాశనము చేయును. అల్లాహ్ ఆదేశములపై గ్రహించు, పాటించువారగుము. తద్వారా తమ గృహ శాంతిని స్థాపించువారగుదురు. తమ పిల్లలను సరియైన రీతిలో తీర్చిదిద్దుచు, వారిని నిష్టాపరతపై నిడుచుటకు మార్గదర్శనము చేయవలెను. వారి జీవితములను చక్కదిద్దవలెను. అల్లాహ్ బహుమానములను ఇహ,పరలోకములో పొందుము. భావి తరాలు మీ సంతానమే కాదు, జమాఅత్, జాతి నిధి కూడ. వారికి సరియైన దారి చూపుట తల్లిదండ్రుల బాధ్యత. తల్లిదండ్రులు అల్లాహ్, అతని ప్రవక్త ఆదేశముల ప్రకారము నడుచుకోవలెను. అల్లాహ్ అందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

మనము నిష్టాపరతను వీడే అనేక సందర్భములు మన జీవితములో ఎదురగును. పరలోకమును గుర్తుంచుకోము. ఈ ప్రాపంచిక సౌకర్యములు, అవసరములనే సర్వముగా భావింతుము. ప్రాపంచిక అసరాలకు అల్లాహ్ ఆసరాలపై ప్రాధాన్యతనిత్తుము. అనంతరం మన బలహీనతలు, లోపములు, నిర్లక్ష్యముల వలన ఈ ఈ ప్రాపంచిక భవిష్యత్తును కూడ నాశనము చేసుకొందుము. ఈ ప్రపంచములో మన రేపటిని నాశనము చేసుకొనుచు పరలోకమును కూడ విస్మరింతుము. దీని వలన ఎంతటి భయంకర ఫలితములు వెలువడునో ఆలోచించము. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్హు దీనిని ఒక సారి చాలా క్లుప్తముగా ఇట్లు వివరించిరి. ఒక పని చేసే ముందు దాని ఫలితము ఎట్లు వెలువడునో మొదట విశ్వాసి గమనించవలెను. కోపములో మానవుడు హత్య చేయాలని భావించును, దూషించును కాని దాని ఫలితమేమగునో ఆలోచించవలెను. ఈ విషయమును దృష్టిలో వుంచుకొనినచో నిష్టాపరతను పాటించు అనుగ్రహము లభించును. మొత్తం పాపములు ఎందుకు సంభవించుననగా వాటిని చేసేటప్పుడు మానవుని

మెదడులో ప్రేరేపించు షైతాన్ దాగియుండును. ఫలితములను విస్మరించి చేయును. విశ్వాసి చూపు రేపటిపై యుండవలెనని అల్లాహ్ ఇచట సూచించెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్హు దీనిని మరింత విస్తృతంగా వివరించుచు ఇట్లనిరి. సర్వము తెలిసిన రాజు అనుక్షణం నన్ను చూచుచున్నాడని మానవుడు విశ్వసించినచో ప్రతి పాపము, మోసము నుండి దూరముండవచ్చును. ఇటువంటి విశ్వాసమును కలిగించుకొనుము. అనేకులు ప్రాపంచిక విషయములలో కూడ అలసత్వము పాటింతురు. వాటి హక్కును చెల్లించరు. అనగా వారు తమ రేపటిని నాశనము చేసుకొన్నారు. వారు పొందిన ఆదాయము ధర్మబద్ధము కాదు. ఇది మోసముతో కూడిన ఆదాయము. రేపటిని గమనించవలెనని సూచించే ఈ సూక్తి చాలా విస్తృతము కలిగియున్నది. అడుగడున ఒక విశ్వాసిని పట్టుకొని సామాన్య బలహీనత, పాపము నుండి రక్షించును.

రేపటిని గమనించవలెనని సూచించి తమ సంసార సమస్యల నుండి సామాజిక, వ్యాపార, జాతీయ, అంతర్జాతీయ మొత్తం సమస్యలలో నిష్టాపరతను పాటించవలెనని తెలిపెను. నిష్టాపరతను పాటించనివారు అల్లాహ్ శిక్షకు గురగుదురు. ప్రాపంచిక విషయములకు ధార్మిక విషయములతో ఎలాంటి సంబంధము లేదని మానవుడు భావించకూడదు. నిష్టాపరతను పాటించు ఆదేశము విశ్వాసికి గలదు. నిష్టాపరతతోనే మొత్తం ధార్మిక, ప్రాపంచిక కార్యములను అల్లాహ్ ఆదేశానుసారము పాటించు ఆజ్ఞ ఒక విశ్వాసికి గలదు. మోసము చేసి లబ్ధి పొందు పద్ధతి ధర్మము, విశ్వాసము నుండి దూరము చేయును. ప్రాపంచిక విషయము కూడ ధార్మిక విషయములో పరీక్షగా మారును. క్రమేణ ధర్మము, దేవుని నుండి దూరము చేయును. అందుకే విశ్వాస పరీక్ష ప్రాపంచిక పరీక్ష కంటే చాలా పెద్దదని ఒక విశ్వాసి సదా గుర్తుంచుకోవలెను. లేనిచో ఇహ, పరలోకము రెండు నాశనమగును.

ఈ ఆలోచనతో మనము సదా ఆత్మ విమర్శ చేసుకోవలెను. నా ప్రతి కార్యమును అల్లాహ్ చూచుచున్నందున ప్రతి కార్యపు ఫలితముపై దృష్టిసారించవలెను. మన లోని ప్రతి ఒక్కరు ఈ ఆలోచనతో తమ విధులను, బాధ్యతలను నిర్వర్తించినచో, అందుకు కృషి చేసినచో జమాఅత్ సాధారణ ప్రమాణము నిష్టాపరతలో అభివృద్ధి చెందును, గొప్ప స్థాయికి చేరును. జమాఅత్ పరంగా కూడ స్వచ్ఛందంగా బహిర్గతమగును. శిక్షణ విభాగమునకు కూడ అధిక కష్టములు, సమస్యలు ఎదురు కావు. రక్షణ, న్యాయ విభాగమునకు కూడ సమస్యలు ఎదురు కావు. ఇతర విభాగములకు కూడ పదే పదే గుర్తించవలసిన అవసరముండదు.

కావున అనుక్షణం, ఉదయం, సాయంత్రం ఆత్మవిమర్శ చేసుకోవలెను. షైతాన్ దాడుల నుండి తమ మనసును రక్షించుకొనుటకు పూర్తిగా ప్రయత్నించవలెను. నా కార్యమును అల్లాహ్ చూచుచున్నాడు, ఈ కార్య ఫలితము ఏమగునోనని మనలోని అధికులు గమనించరు. షైతాన్ మానవుని రక్తములో తిరుగుచున్నాడని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినారు. ఒక ఇన్‌ఫెక్షన్ మానవుని రక్తములో ప్రవహించినందుకే అనేక వ్యాధులు మానవునికి నష్టము కలిగించును. క్రమేణ అవి పెరుగుచూ శరీరముపై పూర్తిగా ప్రభావితమగును. నేడు అన్నిటి కంటే భయంకరమైన వ్యాధులు ఆధ్యాత్మిక వ్యాధులే. ఆధ్యాత్మిక వ్యాధులు

నేడు ప్రబలియున్నవి. షైతాన్ ఎప్పుడు ప్రవేశించెనో మానవునికి తెలియదు. ప్రవేశించి ఆధ్యాత్మిక వ్యాధిని పెంచుటకు ప్రయత్నించిడం మొదలు పెట్టును. ఆధ్యాత్మిక వ్యాధి శారీరక వ్యాధి కంటే భయంకరమైనది. ఎందుకనగా శారీరక వ్యాధులు ప్రవేశించినప్పుడు మానవునికి తెలియును. నాకు ఔషదము ఇవ్వగలరని చికిత్స కొరకు వైద్యుని వద్దకు పోవును. ఆధ్యాత్మిక వ్యాధులు ప్రవేశించినప్పుడు మానవునికి తెలియదు. అల్లాహ్‌తో దూరమై, షైతాన్ హస్తములో బంధీ అయిన తర్వాత కూడ మానవుడు తనను తాను రోగిగా నమ్మడు. నేను క్షేమంగానే యున్నాని భావించును. అతని మిత్రులకు, బంధువులకు, సానుభూతిపరులకు తెలియును. వ్యాధి అధికమైనను అతడు తన చిరంజీవులను, మిత్రులను పొరపాటులో యున్నారని భావించును. తాను పూర్తిగా సరియైన దారిలో యున్నట్లు భావించును.

మనలోని ప్రతి ఒక్కరు తమ కర్మలను అల్లాహ్ ఆదేశముల ప్రకారము చేయుటకు ప్రయత్నించవలెను. తమ తాత్కాల లాభముల కంటే తమ భవిష్యత్తును గమనించవలెను. అల్లాహ్ మనందరికి ఇట్లు అనుగ్రహించుగాక! (ఆమీన్)